E-KABURU E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

(తేదీ) 08-08-2025 (వారం) శుక్రవారం    హైదరాబాద్ పేజీలు–6    e-kaburu.com



హైదరాబాద్‌లో కుండపోత వర్షంతో చెరువులుగా మారిన రోడ్లు » 3లో

## రేవంత్‌కు కేసీఆర్ ఫోబియా: కేటీఆర్

- » బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ మోసం చేస్తోంది
- » స్థానిక ఎన్నికల్లో డబ్బు ప్రవాహానికి ప్రణాళికలు వేస్తోంది
- » పార్టీ పేరు చెప్పకోలేని స్థితిలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు

ఈ కబురు, హైదరాబాద్: ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ప్రసంగాల్లో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురించే ఎక్కువగా మాట్లాడుతున్నారని, ఆయనకు కేసీఆర్ ఫోబియా పట్టుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. కేసీఆర్ పేరును ప్రస్తావించకుండా ఉండలేని

తరువాయి 3లో



## పుతిన్ భారత్ పర్యటన.. ప్రోత్సాహకాలు లభించేనా?

ఈ కబురు: రష్యా పర్యటనలో ఉన్న జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ గురువారం ఆసక్తికర ప్రకటన చేశారు. ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది చివర్లో భారత్ పర్యటనకు రానున్నట్లు తెలిపారు. » 2లో



## ట్రంప్ టారిఫ్‌ల వెనుక ఎలాంటి 'లాజిక్' లేదు! భారత దౌత్యవేత్త

- » భారత్‌పై సుంకాలు పెంచాం..
- » రష్యాతో చర్చల్లో పురోగతి వచ్చింది
- » అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు
- » వచ్చే వారం ట్రంప్-పుతిన్ భేటీ?
- » ఈ ఏడాది చివర్లో భారత్‌కు పుతిన్
- » మా రైతుల ప్రయోజనాలపై రాజీలేదు
- » అమెరికాతో వాణిజ్య ఒప్పందం అంశంలో ప్రధాని మోదీ స్పష్టీకరణ




తరువాయి 2లో

# రైతు ప్రయోజనాలపై రాజీపడే ప్రసక్తే లేదు

» అమెరికాతో వాణిజ్య ఒప్పందం అంశంలో ప్రధాని మోదీ స్పష్టీకరణ

ఈ కబురు, న్యూఢిల్లీ, ఆగస్టు 7: భారత రైతులు, మత్స్యకారులు, పాడి పరిశ్రమ ప్రయోజనాల అంశంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. అవసరమైతే వ్యక్తిగతంగా కూడా ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడారు. వాణిజ్య ఒప్పందంలో భాగంగా తమ దేశ వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలంటూ అమెరికా ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో ఈ అంశంపై మోదీ స్పష్టతనిచ్చారు.



తరువాయి 2లో

## 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా జీవో ఇవ్వడమా?

- » ఢిల్లీలో ఇండియా కూటమి విందు కార్యక్రమంలో రాహుల్‌గాంధీతో సీఎం రేవంత్‌రెడ్డి
- » స్థానిక ఎన్నికల నిర్వహణకు 3 మార్గాలపై సీఎం, టీపీసీసీ మంతనాలు
- » సెప్టెంబర్ 30 గడువు ముంచుకొస్తుండటంతో ఎలా ముందుకెళ్లాలనే దానిపై నేతల సమాలోచనలు
- » కేంద్రం నిర్ణయం కోసం మరికొంత కాలం వేచిచూడటమా?
- » పాత జీవో ప్రకారం ఎన్నికలకు వెళ్లి పార్టీ పరంగా 42% అమలు చేయడమా?
- » ఈ మూడు ఆప్షన్లపై జర్నలిస్టుల అభిప్రాయమూ కోరిన సీఎం రేవంత్
- » పార్టీ పరంగా రిజర్వేషన్ల వైపు ఏఐసీసీ చీఫ్ ఖర్గే మొగ్గు!



ఈ కబురు, న్యూఢిల్లీ: తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి పంపిన కీలక బిల్లుపై కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో..ఎన్నికల విషయంలో ఎలా ముందుకెళ్లాలన్న దానిపై సర్కారు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మల్లగుల్లాలు పడుతున్నాయి. ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో దీనిపై సీరియస్‌గా దృష్టి సారించింది. తదుపరి తీసుకోవాల్సిన కార్యాచరణపై సీనియర్ నేతలు, అధిష్టాన పెద్దలతో పలుమార్లు చర్చలు జరిపిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌లు.. మూడు ఆప్షన్లు ముందు పెట్టుకొని సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. కాగా అధిష్టానం ఫైనల్ చేసే ఆప్షన్ ఆధారంగా ప్రభుత్వం ముందుకెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది.

ముమ్మరంగా మంతనాలు: స్థానిక ఎన్నికల్లో, విద్యా ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు బుధవారం జంతర్ మంతర్ వేదికగా కాంగ్రెస్ మహాధర్నా నిర్వహించినా కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డిలతో గురువారం ఇక్కడ మంతనాలు జరిపారు. స్థానిక ఎన్నికలకు సంబంధించిన మూడు మార్గాలపై చర్చించారు.

నార్త్ జోన్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్.. వారికి కూడా జట్టులో స్థానం » 6లో



ఎవరు ఎలా అనుకున్నా నేను నేనే.. నేషనల్ క్రష్ సంచలన కామెంట్స్ » 5లో



పుంజుకున్న స్టాక్ మార్కెట్లు » 4లో



## బీసీ రిజర్వేషన్ల బాధ్యత నేనే తీసుకుంటా, కానీ...: కిషన్‌రెడ్డి




- » *ఈ కబురు, ఢిల్లీ: బీసీ రిజర్వేషన్లపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాట్ కామెంట్లు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు తీసేస్తే.. బీసీల రిజర్వేషన్ల బాధ్యత తానే తీసుకుంటానని అన్నారాయన. గురువారం ఉదయం ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ..*
- » *"రేవంత్ తన స్థాయికి మించి మాట్లాడుతున్నారు. ప్రధానమంత్రిని లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అంటారా? రేపు లంబాడాలను కన్వర్టెడ్ ఎస్టీ అంటారా?. అసలు ఆయనే కన్వర్టెడ్ కాంగ్రెస్. మజ్లిస్ కనుసన్నల్లో కాంగ్రెస్ పని చేస్తోంది. ఇదిలాగే కొనసాగితే ఒవైసీ కుటుంబానికే ముఖ్యమంత్రి పదవి ఇస్తారు. వచ్చేఎన్నికల్లో రేవంత్ ఓటమి ఖాయం..*

తరువాయి 3లో

## 20 వేల డాలర్లు చెల్లిస్తే వేగంగా గ్రీన్‌కార్డు.. కొత్త యాక్ట్‌ను తెస్తున్న యూఎస్!




» 3లో



రాహుల్ గాంధీ 'ఓట్ చోరీ' కామెంట్స్‌లో ట్విస్ట్.. తప్పని తేలితే శిక్షే » 2లో

## హ్యామ్ రోడ్లకు వచ్చే వారం టెండర్లు : మంత్రి కోమటిరెడ్డి



- » మూడేళ్లలో పూర్తి చేసేందుకు లక్ష్యం
- » నాకు డిపార్ట్ మెంట్ తప్పా వేరే పనిలేదు

» ఈ కబురు: హ్యామ్ రోడ్ల నిర్మాణాలకు వచ్చే వారంలో టెండర్లు పిలువనున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం సెక్రటేరియట్ లో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఎన్.హెచ్.ఏ.ఐ, ఎం.ఓ.ఆర్.టీ.హెచ్, ప్రాజెక్ట్స్ కు సంబంధించి పనుల పురోగతిపై చర్చించారు. విద్యుత్ లైన్ షిఫ్టింగ్, వాటర్ యుటిలిటీ క్లియరెన్స్, ఫారెస్ట్ క్లియరెన్స్ సంబంధిత అంశాలపై మంత్రి సమీక్షించారు.

తరువాయి 3లో



మోదీ, అమిత్ షా అడ్డుకున్నారు » 2లో

మొదటి పేజీ తరువాయి

# 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా జీవో ఇవ్వడమా?



తదుపరి తీసుకోవాల్సిన కార్యాచరణపై సీనియర్ నేతలు, అధిష్టాన పెద్దలతో పలుమార్లు చర్చలు జరిపిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌లు.. మూడు ఆప్షన్లు ముందు పెట్టుకొని సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. కాగా అధిష్టానం ఫైనల్ చేసే ఆప్షన్ ఆధారంగా ప్రభుత్వం ముందుకెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది.

ముమ్మరంగా మంతనాలు: స్థానిక ఎన్నికల్లో, విద్యా ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు బుధవారం జంతర్ మంతర్ వేదికగా కాంగ్రెస్ మహాధర్నా నిర్వహించినా కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డిలతో గురువారం ఇక్కడ మంతనాలు జరిపారు. స్థానిక ఎన్నికలకు సంబంధించిన మూడు మార్గాలపై చర్చించారు.

మూడు ఆప్షన్లు ఇలా..: 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుపై కేంద్రం నిర్ణయం చేసే వరకు వేచిచూడటం మూడు ఆప్షన్లలో మొదటిది కాగా.. 50 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన పాత జీవో ప్రకారం ఎన్నికలకు వెళుతూనే, కాంగ్రెస్ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం రెండోది. ఇక బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ జీవో జారీ చేయడం మూడోది. ఈ మూడు ఆప్షన్లకు సంబంధించి ప్రధానంగా చర్చ జరిగినట్లు చెబుతున్నారు. అయితే రిజర్వేషన్లపై కేంద్ర నిర్ణయం వెలువడే వరకు వేచిచూస్తే, సెప్టెంబర్ 30లోగా ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదు. అప్పుడు ఎన్నికల నిర్వహణకు కోర్టును మరింత గడువు కోరాల్సి ఉంటుంది. గడువు కోరేందుకు సహేతుక కారణాలు కూడా చూపాలి. అప్పుడైనా కోర్టు అంగీకరిస్తుందా? లేదా? అన్నది ప్రశ్నార్థకమేనని నేతలు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఒకవేళ కోర్టు అంగీకరించినా అప్పటివరకు స్థానికంగా రాజకీయ ఒత్తిళ్లను తట్టుకోవడం, కేంద్రం నుంచి అందాల్సిన నిధులకు ఎదరయ్యే అవాంతరాలను కూడా అంచనా వేయాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి అన్నట్టు సమాచారం.

జీవో ఇస్తే..కోర్టులకెళితే..

ఒకవేళ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ జీవో ఇస్తే, దానిపై ఎవరు కోర్టులకెళ్లినా జీవో అమలు సాధ్యం కాదు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కంటి తుడుపుగా జీవో ఇచ్చారనే విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అలాకాకుండా పాత జీవోలు అమలు చేస్తే బీసీ వర్గాలు ఎలా స్పందిస్తాయో కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఒకవేళ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా నిర్ణయం చేయాలన్నా.. సొంత పార్టీలోనే అనేక అభ్యంతరాలు రావచ్చని కొందరు మంత్రులు అభిప్రాయపడినట్లు తెలిసింది. పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లపై తొలుత పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ(పీఏసీ)లో చర్చించాల్సి ఉంటుందని, జిల్లాల వారీగా పార్టీ సమావేశాలను నిర్వహించి దీనిపై అవగాహన కల్పించడం, కొన్ని వర్గాల నేతలను ఒప్పించడం చాలా కీలకమనే అభిప్రాయాలు కూడా వ్యక్తమయ్యాయని సమాచారం. కాగా బీసీ ధర్నా కవరేజీకి హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా వచ్చిన జర్నలిస్టులు గురువారం ఉదయం తనను మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంలోనూ ముఖ్యమంత్రి ఈ మూడు ఆప్షన్లపై చర్చ పెట్టి, అందులో ఏది మంచిదో సూచించాలని కోరడం గమనార్హం.

రిజర్వేషన్ల అమలు ఆలస్యమైతే పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లతో ముందుకెళ్లాలనే సూచనలు రాగా, తాము అమలు చేసినా, ఇతర పార్టీలపై ఒత్తిడి తేవడం, వారిని ఒప్పించడం అంత సులువు కాదన్న తరహాలో సీఎం స్పందించినట్లు తెలిసింది.

ఖర్గేతో మంతనాలు..

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోనూ సీఎం రేవంత్ ఈ విషయమై భేటీ అయ్యారు. పార్లమెంట్‌లోని ఆయన కార్యాలయంలో మంత్రులు, ఎంపీలతో కలిసి ఆయనతో సమావేశమై.. మహాధర్నా విజయవంతమైన తీరును వివరించారు. ఇండియా కూటమి పక్షాల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించిందని ఖర్గే దృష్టికి తెచ్చారు. రిజర్వేషన్లు అమలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు సహకరించాలని కోరారు. ఒకవేళ కేంద్రం స్పందన లేనిపక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఎలా ముందుకెళ్లాలన్న దానిపై ఆయన మార్గదర్శనం కోరారు. దీంతో పార్టీ పరంగా రిజర్వేషన్ల అమలు కచ్చితంగా జరగాలనే అభిప్రాయాన్ని ఖర్గే వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు.

వచ్చే నెల 30 లోగా స్థానిక సమరం!

- తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు

వచ్చే నెల 30వ తేదీలోగా గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. కాగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులపై ఏమీ తేలని నేపథ్యంలో..మూడు ఆప్షన్లు పరిశీలిస్తున్నా.. పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముందుకెళ్లే అవకాశం ఉన్నట్లు తెలిసింది. గ్రామపంచాయతీ పాలకమండళ్ల గడువు ముగిసి ఏడాదిన్నరకు పైగా, మండల, జిల్లా పరిషత్‌ల కాలపరిమితి పూర్తయి ఏడాదికి పైగా కావడంతో...కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సంఘం గ్రాంట్‌లు, ఇతర పథకాల కింద వచ్చే నిధులు ఆగిపోయాయి. తద్వారా గ్రామీణ స్థానిక సంస్థల్లో అభివృద్ధి కుంటుపడింది. ఈ నేపథ్యంలో ఈ సంస్థల పనితీరును చక్కదిద్దడంతో పాటు, గ్రామ స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గాడిలో పెట్టడం, కోర్టు గడువు దృష్ట్యా వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. రాజకీయపార్టీ గుర్తులపై జరిగే మండల, జిల్లా పరిషత్ (ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు) ఎన్నికలను ముందుగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమౌతున్నట్టుగా అధికారవర్గాల ద్వారా తెలుస్తోంది. అవి ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనతో ఉన్నట్టు సమాచారం.

ఈ నెల 8వ తేదీలోగా గ్రామపంచాయతీల వారీగా ఓటర్ల తుది జాబితాలను (అసెంబ్లీ ఓటర్ల లిస్ట్‌ల ఆధారంగా) రూపొందించాలని జిల్లా కలెక్టర్లను పంచాయతీరాజ్ శాఖ ఆదేశించింది. దీనికి సంబంధించి గ్రామపంచాయతీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను గ్రామ కార్యదర్శులు సరిపోల్చి సిద్ధం చేసిన విషయం తెలిసిందే. ఈ జాబితాలను మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు), మండల పంచాయతీ అధికారులు (ఎంపీవోలు) పరిశీలించి పంపించాలని అధికారులకు పీఆర్‌శాఖ స్పష్టం చేసింది.

మొదటి పేజీ తరువాయి

## రైతు ప్రయోజనాలపై రాజీపడే ప్రసక్తే లేదు



దేశం లో వాతావరణ మార్పులను తట్టుకునే వంగడాలను అభివృద్ధి చేయాల్సి ఉందని చెప్పారు. కరువు, తీవ్ర ఎండలు, వరదలను తట్టుకునే వంగడాలను రూపొందించాలని శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. కాగా, బ్రెజిల్ అధ్యక్షుడు లులా డసిల్వా గురువారం మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, సాంకేతిక, రక్షణ భాగస్వామ్యంపై వారు చర్చించారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. బ్రెజిల్‌పై వాణిజ్య సుంకాల నేపథ్యంలో తాను ట్రంప్‌తో మాట్లాడబోనని, అవసరమైతే మోదీతో మాట్లాడుతానని పేర్కొన్న మర్నాడే ఆయన మోదీకి ఫోన్ చేశారు.

## పుతిన్ భారత్ పర్యటన.. ప్రోత్సాహకాలు లభించేనా?



సుంకాలు అమాంతం పెంచేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ .. భారత్‌ను ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తున్న వేళ పుతిన్ భారత్ పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. పుతిన్ భారత్ పర్యటనతో చమురు కొనుగోలులో కీలక ప్రోత్సాహకాలు లభించే అవకాశముంది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోను చేయడం మింగుడు పడని ట్రంప్.. గత కొన్నాళ్లుగా సుంకాల పేరిట భారత్‌ను భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే, చిరకాల మిత్రుడు రష్యాతో సంబంధాలను బలహీనపరచుకోవడం ఇష్టం లేని భారత్ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఈ తరుణంలో మరిన్ని ప్రోత్సాహకాలు ప్రకటించి, ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను రష్యా బలోపేతం చేసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రధానంగా.. చమురు కొనుగోలుతో పాటు, వివిధ అంశాలపై ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉన్నట్లు అజిత్ దోభాల్ మాటల్లో తెలుస్తోంది. ఇప్పటికే రష్యా నుంచి భారత్ పెద్ద మొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తోంది. ఒకవేళ ప్రోత్సాహకాలకు సంబంధించిన ఒప్పందాలు కార్యరూపం దాల్చితే.. కొనుగోలు పరిమాణం మరింత పెరుగుతుంది. అదే సమయంలో అమెరికా సుంకాలను మరింత పెంచే అవకాశం ఉంది. అందువల్ల మోదీ ప్రభుత్వం అటు అమెరికాను, ఇటు రష్యాను దూరం చేసుకోకుండా తన విదేశాంగ విధానాన్ని సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా జాతీయ ప్రయోజనాలు, ఆర్థిక భద్రత గాడి తప్పకుండా చూసుకోవాలి. అగ్రరాజ్యం సుంకాల మోత మోగించకుండా ఉండాలంటే భారత్ చాకచక్యంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. రష్యా, ఉక్రెయిన్ దేశాలతో భారత్‌కు సత్సంబంధాలు ఉన్నాయి. అందువల్ల కాల్పుల విరమణకు తనవంతు కృషి చేయాలి. ఒకవేళ అది సాధ్యమైతే.. అమెరికా సుంకాలు భారాన్ని తగ్గించే అవకాశాలు లేకపోలేదు.

## మోదీ, అమిత్ షా అడ్డుకున్నారు

ఈ కబురు, న్యూఢిల్లీ: బీసీ రిజర్వేషన్ల బిల్లుల విషయంలో కాంగ్రెస్‌కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు అడ్డుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ ఇస్తే 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులపై సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని భావించే మోదీ, అమిత్ షా అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. గురువారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో టీపీసీసీ అధ్యక్షుడు, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు.

ప్రభుత్వం మొత్తం ఢిల్లీకి వచ్చినా..

'బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌కు సంబంధించి పది రోజుల ముందే రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరాం. అయితే కాంగ్రెస్ నేతలు అపాయింట్‌మెంట్ కోరాక మోదీ, అమిత్‌షాలు రాష్ట్రపతితో భేటీ అయ్యారు. వారు ఏం మాట్లాడుకున్నారో తెలియదు.కానీ, రాష్ట్రపతి మా వినతిని వింటే రిజర్వేషన్లు ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడుతుందని భావించి ఆమె అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్ షా అడ్డుకున్నట్టుగా మా మంత్రివర్గ సహచరులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఓ నిర్ధారణకు వచ్చారు. 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో అందుబాటులో ఉంటామని రాష్ట్రపతికి తెలియజేసినా అపా యింట్‌మెంట్ ఇవ్వలేదు. ప్రభుత్వం మొత్తం ఢిల్లీకే వచ్చినా, రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దొరక్కపోవడం శోచనీయం, బాధాకరం, అవమానకరం..' అని సీఎం పేర్కొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ బీసీ ద్రోహులు..

'బీజేపీ, బీఆర్ఎస్ నేతలు బీసీ వ్యతిరేకులుగా మారారు. 42 శాతం రిజర్వేషన్లకు బీఆర్ఎస్ కనీస నైతిక మద్దతు తెలపడం లేదు. రిజర్వేషన్లు 50 శాతానికి మించుతాయంటూ బీజేపీ అడ్డుకుంటోంది. బీజేపీది తొలి నుంచీ బీసీ వ్యతిరేక వైఖరే. మండల్ కమిషన్ సిఫార్సులను అడ్డుకునేందుకు కమండల్ యాత్రను ప్రారంభించింది. మన్మోహన్‌సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు సెంట్రల్ యూనివర్సిటీలు, ఐఐటీలు, ఐఐఎంల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించినప్పుడు యూత్ ఫర్ ఈక్వేషన్ పేరుతో వాటిని అడ్డుకునేందుకు ప్రయత్నించింది.బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో బీజేపీతో అంటకాగుతూ బీఆర్ఎస్ శిఖండిలా వ్యవహరిస్తోంది. విధ్వంసకర పాత్ర పోషిస్తోంది. పది రోజుల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను, మూడు రైతు వ్యతిరేక బిల్లులను ఆమోదించిన బీజేపీకి బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించడం ఒక్క రోజు పని అని. కానీ చిత్తశుద్ధి లేనందునే బిల్లులు ఆమోదించడం లేదు..' అని రేవంత్ ధ్వజమెత్తారు.

గల్లీ లీడర్‌లా కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు

'బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెట్టుకింద ప్లీడర్‌లా, గల్లీ లీడర్‌లా మాట్లాడుతున్నారు. సామాజిక న్యాయ శాఖ మంత్రిని కిషన్‌రెడ్డి హైదరాబాద్‌కు తీసుకొని వస్తే ఆయనకు కావల్సిన వివరాలన్నీ అందిస్తాం. లేకుంటే ఆయన సమయం చెబితే మేమే ఢిల్లీలో అన్ని గణాంకాలు అందజేస్తాం. ముస్లింలు ముఖ్యమంత్రులు కావద్దనేలా కిషన్‌రెడ్డి మాట్లాడడం సరికాదు. ముస్లింలను తొలగిస్తే రిజర్వేషన్లు పెంచుతామని బీజేపీ నాయకులు అంటున్నారు. ఎలా తొలగిస్తారో.. ఎలా పెంచుతారో వాళ్లు చేసి చూపాలి. రిజర్వేషన్ల పెంపు, ఇతర విషయాల్లో కిషన్‌రెడ్డి అబద్ధాలు చెప్పినంత కాలం నేను నిజాలు చెబుతా..' అని ముఖ్యమంత్రి అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# రాహుల్ గాంధీ 'ఓట్ చోరీ'
# కామెంట్స్‌లో ట్విస్ట్.. తప్పని తేలితే శిక్షే

ఈ కబురు,బెంగళూరు: బీజేపీ కోసమే కేంద్ర ఎన్నికల సంఘం ఓట్లను చోరీ చేస్తోందంటూ కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణల్లో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఓట్ చోరీ పేరుతో రాహుల్ గాంధీ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ ప్రజెంటేషన్‌లో చూపించిన ఆధారాలు తప్పని తేలితే శిక్ష పడే అవకాశం ఉందని తెలుపుతూ కర్ణాటక రాష్ట్ర ఎన్నికల సంఘం రాహుల్ గాంధీకి లేఖ రాసింది.మహారాష్ట్ర,కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయంటూ రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఓట్ చోర్ పేరుతో గురువారం ఢిల్లీ ఇందిరా భవన్‌లో రాహుల్ గాంధీ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ ప్రజెంటేషన్‌లో అక్రమాలు జరిగిన ఓటర్ల జాబితాను బహిర్గతం చేశారు. అయితే రాహుల్ గాంధీ 'ఓట్ చోరీ' ఆరోపణల్ని కర్ణాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ మీనా ఖండించారు. రాహుల్ వ్యాఖ్యలు నిరాధారమైనవి తెలిపింది. ఎన్నికల సంబంధించిన అంశాలను న్యాయం స్థానాన్ని ఆశ్రయించాలని సూచించింది.అదే సమయంలో రాహుల్ ఆరోపణలకు సంబంధించి అధికారిక డిక్లరేషన్, నకిలీ ఓటర్ల వివరాలను సమర్పించాలని కోరింది. తప్పుడు ఆధారాలు సమర్పిస్తే, 1950 ప్రజాప్రతినిధుల చట్టం ప్రకారం శిక్ష పడే అవకాశం ఉందని లేఖలో హెచ్చరించింది.



ఆ నియోజకవర్గంలో లక్ష నకిలీ ఓట్లు.. ఆధారాలివే

'సార్వత్రిక ఎన్నికల్లో బలమైన ప్రదర్శన ఇచ్చిన కొన్ని నెలలకే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి ఫలితాలు తారుమారువడంపై మాకు అనుమానం వచ్చింది. గతేడాది 48 మహారాష్ట్ర లోక్‌సభ స్థానాల్లో సీట్లలో 30 సీట్లు గెలుచుకున్న ఇండియా కూటమి.. కేవలం ఐదు నెలల తర్వాత జరిగిన రాష్ట్ర ఎన్నికల్లో 50 మార్కును ఎందుకు దాటలేకపోయింది. మహారాష్ట్ర,కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ కోసమే ఈసీ పనిచేసింది. అందుకు మా వద్ద అణుబాంబులాంటి ఆధారాలున్నాయి. మేం అంతర్గతం చేపట్టిన సర్వేలో కర్ణాటకలో ఇండియా కూటమి 16 ఎంపీ స్థానాలు గెలుస్తుందని తేలింది. కానీ తొమ్మిది స్థానాల్లో మాత్రమే గెలిచింది. ఆ తర్వాత ఊహించని విధంగా ఓడిపోయిన ఏడు స్థానాలపై దృష్టి సారించాం. అలా బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ సెగ్మెంట్‌లోని అసెంబ్లీ స్థానమైన మహదేవపురలో ఓటమికి గల కారణాల్ని అన్వేషించాం. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభలో పోలైన మొత్తం ఓట్లు 6.26 లక్షలు. బీజేపీకి 6,58,915 ఓట్లు పోలవ్వగా.. 32,707 ఓట్ల తేడాతో గెలిచింది. ఇదే బెంగళూరు సెంట్రల్ లోక్‌సభలో మహదేవపుర అసెంబ్లీ స్థానాన్ని పరిశీలిస్తే.. ఓట్ల చోరీ జరిగినట్లు గుర్తించాం. మహదేవపురలో కాంగ్రెస్‌కు 1,15,586 ఓట్లు పోలవ్వగా.. బీజేపీ 2,29,632 ఓట్లు పోలయ్యాయి. బెంగళూరు సెంట్రల్‌లో సర్వజ్ఞనగర్,సీవీ రామ్ నగర్,శివాజీ నగర్,శాంతీ నగర్,గాంధీ నగర్,రాజాజి నగర్,చామ్‌రాజ్‌పేట అన్నీ అసెంబ్లీ స్థానాల్లో గెలిచి ఒక్క మహదేవపురలో ఓడిపోయాం.ఈ మహదేవపుర అసెంబ్లీ నియోజక వర్గంలో ఐదు రకాలుగా 1,00,250 నకిలీ ఓట్లు గుర్తించాం. నకిలీ ఓటర్లు, నకిలీ, చెల్లని చిరునామాలు, ఒకే ఇంటి అడ్రస్‌తో పదుల సంఖ్యలో ఓటర్లు ఉన్నట్లు తేలింది. ఇది నిజమా? కాదా? అని నిర్ధారించేందుకు ఆ ఇంటి చిరునామాలకు వెళ్లాం. ఆ ఇంటి అడ్రస్‌లో ఉన్న ఓట్లను పరిశీలిస్తే.. అన్నీ నకిలీవేనని తేలింది' అని ఆరోపించారు.

మొదటి పేజీ తరువాయి

# ట్రంప్ టారిఫ్‌ల వెనుక ఎలాంటి 'లాజిక్' లేదు! భారత దౌత్యవేత్త




రష్యా చమురు కొనుగోలు చేయవద్దన్న తన మాట వినడం లేదంటూ భారత్‌పై ఒంటికాలిపై లేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ముమ్మందు ఇంకా ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై సుంకాలను 50 శాతానికి పెంచామని.. ఇదే సమయంలో ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే విషయంలో రష్యాతో చర్చల్లో పురోగతి నెలకొందని పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోలు చేయవద్దంటూ భారత్‌పై విధించిన ఆంక్షలు ప్రభావం చూపిస్తున్నట్టు పరోక్షంగా వ్యాఖ్యానించారు. రష్యాఉక్రెయిన్‌లతో సంధి ఒప్పందం కుదిరితే భారత్‌పై వేసిన అదనపు సుంకాలను తగ్గిస్తారా అని మీడియా ప్రశ్నించగా.. "దాని గురించి తర్వాత ఆలోచిస్తాం. ప్రస్తుతానికైతే భారత్ 50శాతం సుంకాలు చెల్లిస్తోంది" అని ట్రంప్ పేర్కొన్నారు. రష్యా నుంచి చైనాతోపాటు ఇతర దేశాలు కూడా చమురు కొనుగోలు చేస్తున్న అంశాన్ని ప్రస్తావిస్తూ.. "టారిఫ్‌లు అమల్లోకి వచ్చి కొన్ని గంటలే అయింది. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో చైనాకు భారత్ చాలా దగ్గరగా ఉంది. ఇంకా ముమ్మందు చాలా చూడాల్సి ఉంది. చైనా సహా మరికొన్ని దేశాలపైనా సుంకాలు విధించే అవకాశం ఉంది. ఇప్పటికైతే కచ్చితంగా చెప్పలేం.." అని పేర్కొన్నారు. కాగా, యాపిల్ కంపెనీ అమెరికాలో వచ్చే నాలుగేళ్లలో మరో వంద బిలియన్ డాలర్లు (సుమారు రూ.8.7 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. ఇప్పటికే నిర్ణయించిన 500 బిలియన్ డాలర్ల (సుమారు రూ.43.5లక్షల కోట్లు) పెట్టుబడులకు ఇది అదనం. యాపిల్ సీఈవో టిమ్ కుక్‌తో వైట్‌హౌజ్‌లో భేటీ అయిన తర్వాత ట్రంప్ ఈ ప్రకటన చేశారు. అమెరికాలో అమ్ముడయ్యే ఐఫోన్లు అమెరికాలోనే తయారుకావాలన్న లక్ష్యం దిశగా ఇదొక ముం దడుగు అన్నారు. అమెరికాకు దిగుమత య్యే కంప్యూటర్ చిప్‌లు, సెమీకండక్టర్లపై 100 దిగుమతి సుంకం విధించనున్నట్టు ట్రంప్ తెలిపారు.\ప్రఖ్యాత చిప్‌లు, సెమీకండక్టర్ల తయారీ సంస్థ ఇంటెల్ సీఈవో లిప్‌బు టాన్ రాజీనామా చేయాలని ట్రంప్ డిమాండ్ చేశారు. "తీవ్రంగా వివాదాస్పదంగా మారిన ఇంటెల్ సీఈవో వెంటనే రాజీనామా చేయాలి. ఈ సమస్యకు మరో పరిష్కారం లేదు" అని ట్రంప్ 'ట్రుత్ సోషల్' వేదికపై వ్యాఖ్యానించారు. చైనా కంపెనీలతో లిప్ బు టాన్ సన్నిహిత సంబంధాలు నెరుపుతున్నారని, ఇది ఇంటెల్‌కు, అమెరికా జాతీయ భద్రతకు ప్రమాదకరమని ఇటీవలే అమెరికా సెనేటర్ కాటన్ ఆరోపించారు. సీఈవోను తొలగించాలంటూ ఇంటెల్‌కు లేఖ రాశారు. కాగా భారత్‌పై ఏకపక్షంగా అమెరికా విధిస్తున్న సుంకాలకు బదులుగా భారత్ కూడా అమెరికాపై ప్రతీకార సుంకాలు విధించాలని సీనియర్ కాంగ్రెస్ నేత శశిథరూర్ పేర్కొన్నారు.

పుతిన్‌తో అజిత్ దోవల్ భేటీ..

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ గురువారం రష్యాలోని మాస్కోలో ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం, ఇంధనం, రక్షణ బంధాలపై చర్చించారు. అంతకుముందు రష్యా భద్రతామండలి కార్యదర్శి సెర్గీ షోయిగుతోనూ దోవల్ భేటీఅయ్యారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో అమెరికా ఒత్తిడి, అదనపు సుంకాల నేపథ్యంలో దోవల్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా ఈ ఏడాది చివరిలో పుతిన్ భారత్‌లో పర్యటించనున్నట్టు సమాచారం. ఇక ఉక్రెయిన్‌తో యుద్ధం నిలిపివేత, రష్యాపై ఆంక్షల తొలగింపు అంశాలపై అమెరికా, రష్యా అధ్యక్షులు ట్రంప్, పుతిన్ భేటీ కానున్నారు. మాస్కోలో పుతిన్‌తో అమెరికా రాయబారి స్టీవ్ విట్కాఫ్ చర్చల సందర్భంగా దీనిపై అంగీకారం కుదిరింది. వచ్చే వారంలోనే యూఏఈ లో ట్రంప్‌తో భేటీ జరగవచ్చని పుతిన్ పేర్కొన్నారు.

ట్రంప్ సుంకాలతో రూ.12 వేల కోట్ల నష్టం తిరుప్పూర్ వస్త్ర ఎగుమతిదారుల సంఘం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బాదిన సుంకాల కారణంగా వస్త్ర ఎగుమతులు నిలిచిపోయి, తక్షణం రూ.12వేల కోట్ల నష్టం వాటిల్లే అవకాశముందని తమిళనాడులోని తిరుప్పూరు వస్త్ర ఎగుమతిదారుల సంఘం అధ్యక్షుడు సుబ్రమణియన్ పేర్కొన్నారు. గురువారం ఆయన తిరుప్పూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలు అసమంజసంగా ఉన్నాయని, పెంపు ద్వారా వినియోగదారులే తీవ్రంగా నష్టపోతారన్నారు. తిరుప్పూరులో రూ.100కు లభించే దుస్తుల ధర రూ.150కు పెరుగుతుందని ఉదహరించారు. అమెరికా సుంకాల కారణంగా తిరుప్పూరు దుస్తుల ఎగుమతి కేంద్రాల్లో పనిచేస్తున్నవారి ఉపాధి అవకాశాలకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. బ్రిటన్‌తో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కారణంగా ఆ దేశానికే దుస్తులను అధికంగా ఎగుమతి చేస్తామని వివరించారు.

# 20 వేల డాలర్లు చెల్లిస్తే వేగంగా గ్రీన్‌కార్డు.. కొత్త యాక్ట్‌ను తెస్తున్న యూఎస్!




ఈ కబురు: అమెరికాలో గ్రీన్ కార్డు దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసేలా కొత్త బిల్లును ప్రవేశ పెట్టేందుకు ట్రంప్ సర్కారు ప్రయత్నిస్తోంది. గ్రీన్ కార్డు కోసం పదేళ్లపైగా వెయిట్ చేస్తున్న వారు అదనంగా 20 వేల డాలర్లు చెల్లిస్తే.. వారి అప్లికేషన్‌ను తిరిగి పరిశీలించే కొత్త ప్రతిపాదనను ఫ్లోరిడా రిపబ్లికన్ రిప్రజంటేటివ్ మరియా ఎల్విరా సలాజార్, టెక్సాస్ డెమొక్రాట్ వెరోనికా ఎస్కోబార్ చేశారు. ఈ మేరకు 'డిగ్నిటీ ఫర్ ఇమిగ్రంట్స్ వైల్ గార్డింగ్ అవర్ నేషన్ టు ఇగ్నయిట్ అండ్ డెలివర్ ది అమెరికన్ డ్రీమ్' లేదా డిగ్నిటీ యాక్ట్ ఆఫ్ 2025ను యూఎస్ హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు లెఫ్ట్, రైట్ రాజకీయాలకు సంబంధం లేనిదని, దశాబ్దాలుగా తప్పుల తడకలా ఉన్న వ్యవస్థను సరిచేసే చట్టమని మరియా సలాజార్ అన్నారు. యూఎస్ ఇమిగ్రేషన్ వ్యవస్థలో మార్పులు రావాలనే డిమాండ్ల నేపథ్యంలోనే ఈ బిల్లును తెచ్చినట్లు తెలుస్తోంది.

ఈ బిల్లు ప్రకారం, కుటుంబం లేదా ఉద్యోగం ఆధారంగా గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసి పదేళ్లకు పైగా ఎదురు చూసిన వారు.. 20 వేల డాలర్ల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజు చెల్లిస్తే సాధారణ క్యూ నుంచి తప్పుకొని, త్వరగా గ్రీన్ కార్డు పొందే అవకాశం ఉంటుంది. గ్రీన్ కార్డు వెయిటింగ్‌పై గరిష్ట పరిమితిని విధించి, వచ్చే పదేళ్లలో గ్రీన్ కార్డ్ బ్యాక్‌లాగ్స్‌ను క్లియర్ చేసేందుకు ఈ బిల్లు తెచ్చినట్లు సమాచారం. అలాగే దేశాలపై విధించిన 7 శాతం క్యాప్‌ను కూడా 15 శాతానికి పెంచనున్నారు. భారత్ వంటి హైడిమాండ్ దేశాల నుంచి వచ్చే వారికి గ్రీన్ కార్డు త్వరగా అందేలా చేయడం, అలాగే వివిధ దేశాల అభ్యర్థుల మధ్య వెయిటింగ్ టైంలో భేదాల సమస్యను పరిష్కరించడం కూడా ఈ బిల్లు లక్ష్యాలే. ధ్రువపత్రాలు సరిగా ఉన్న డ్రీమర్లు (యూఎస్ కలలతో వచ్చే వ్యక్తులు), లీగల్ స్టేటస్ కోల్పోయే వయసుకు వచ్చిన వారి పిల్లలకు శాశ్వత నివాసం కల్పిస్తుందీ బిల్లు. దీని ప్రకారం, యూఎస్‌లో కనీసం పదేళ్లు నివశించిన వారికి చట్టపరమైన శాశ్వత నివాసం (ఎల్‌పీఆర్) పొందడానికి అర్హత లభిస్తుంది. ఇమిగ్రేషన్ వ్యవస్థలో కొన్ని కీలక సంస్కరణలు చేయాలని ఈ బిల్లు ప్రతిపాదించింది.

# వర్షం.. వరద.. ముంపు.. ట్రాఫిక్ గోస..

**చినుకు పడితే నరకయాతనే**

**భారీ వర్షంతో ఐటీ కారిడార్ లో స్తంభించిన ట్రాఫిక్**

**నదులను తలపించిన హైటెక్ సిటీ రహదారులు**



ఐటీ కారిడార్ లో స్తంభించిన ట్రాఫిక్



రహదారులపై నిలిచిపోయిన వరదనీరు



ఫ్లైఓవర్ లపై నిలిచిపోయిన వాహనాలు



నదుల్లా మారిన రహదారులపై వాహనాలు



ఫ్లైఓవర్ లపై నిలిచిపోయిన వాహనాలు



ఐటీ కారిడార్ లో స్తంభించిన ట్రాఫిక్



రహదారులపై నిలిచిపోయిన వరదనీరు



ఐటీ కారిడార్ లో స్తంభించిన ట్రాఫిక్



ప్రయాణికులతో కిక్కిరిసిన మెట్రో స్టేషన్లు

ఈకబురు, శేరిలింగంపల్లి : నగరంలో గురువారం సాయంత్రం నుంచి కురిసిన భారీ వర్షానికి ఐటీ కారిడార్ ట్రాఫిక్ అతలాకుతలమైంది. వరద నీరు పోటెత్తడంతో హైటెక్ సిటీ రహదారులు నదులను తలపించాయి. వాహనాలు వెళ్లే మార్గం లేక ట్రాఫిక్ రద్దీతో ఐటీ కారిడార్ లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జోరు వానలో గంటల కొద్ది ట్రాఫిక్ లో చిక్కుకున్న వాహనదారులు ట్రాఫిక్ సుడిగుండం నుంచి బయటపడేందుకు ఆపసోపాలు పడ్డారు. సాధారణ రోజుల్లోనే సాయంత్రం వేళల్లో గచ్చిబౌలి, మాదాపూర్ ఐటి కారిడార్ ప్రాంతాలు ట్రాఫిక్ వలయంలో చిక్కుకుంటుండగా, సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి ఐటి కారిడార్ స్థంభించిపోయింది. గురువారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షం కారణంగా ఐటి కారిడార్ పరిధి లోని పలు ప్రాంతాల్లో వరద నీరు రహదారుల మీద నిలిచిపోయింది. గచ్చిబౌలి బయోడైవర్సిటీ, ఖాజాగూడ, రాయదుర్గం, మాదాపూర్, మియాపూర్, చందానగర్ తదితర ప్రాంతాల్లో రహదారులు వరద నీటితో నదులను తలపించాయి. వరద నీటి కారణంగా వాహనాలు నిలిచిపోవడంతో ఐటీ కారిడార్ పరిధిలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. బయోడైవర్సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ ఫ్లైఓవర్లు సైతం వాహనాల బారులతో కిక్కిరిసిపోయాయి. రహదారుల మీద నిలిచిపోయిన వరద నీటిని తొలగించేందుకు జీహెచ్ఎంసీ, హైడ్రా సిబ్బంది రంగంలోకి దిగి పలు ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టినా ఫలితం లేకపోయింది. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు వర్షంలో పోలీసులు అవసోపాలు పడ్డారు.

# రేవంత్‌కు కేసీఆర్ ఫోబియా: కేటీఆర్



బీసీ రిజర్వేషన్ల పేరిట ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తు న్న కాంగ్రెస్ ప్రభుత్వం.. బీసీ డిక్లరేషన్‌లోని ఇతర హామీలను పూర్తిగా పక్కన పెట్టిందని అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు గురువారం కేటీఆర్ సమక్షంలో తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌వన్నీ డ్రామాలే..: '42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని ఓట్లు వేయించుకున్న రేవంత్.. ఇప్పుడు రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాత రిజర్వేషన్ల పెంపు జరుగుతుందన్నట్టుగా మాట్లాడుతున్నారు. గతంలో తెలంగాణ సాధించిన తర్వాతే తిరిగి వస్తానని ప్రకటించి ఢిల్లీ వెళ్లిన కేసీఆర్ లక్ష్యాన్ని చేరుకున్నారు. అదే తరహాలో ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ బీసీ రిజర్వేషన్లు సాధించారో లేదో చెప్పాలి. ప్రధాని మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీతో సీఎం రేవంత్ ఏకకాలంలో డ్రామా చేస్తున్నాడు. చంద్రబాబు కోసం తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టే డ్రామాలకు పాల్పడుతున్నాడు. చివరివరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని రేవంత్ చెప్తున్న మాటలు ఆయన డ్రామాలో భాగమే..'అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారు..

'బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నారు. కాంగ్రెస్ కండువాలు వేసుకుని దేవుడి కండువాలు కప్పుకున్నామని చెప్తున్నారు. వారు ఏ పార్టీలో ఉన్నారో రాష్ట్రంలో చిన్న పిల్లలను అడిగినా చెప్తారు. కానీ అసెంబ్లీ స్పీకర్‌కు మాత్రం ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో తెలియడం లేదు. స్థానిక సంస్థల్లో ఎలాగైనా గెలిచి తీరాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ అడ్డగోలుగా నిధులు సమకూర్చుకుంటోంది. గడిచిన 20 నెలల్లో సంపాదించిన అవినీతి సొమ్మును స్థానిక ఎన్నికల్లో పంచేందుకు ప్రణాళికలు వేసుకుంటోంది. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ పదేళ్లు వెనక్కి పోయింది. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తుంది..'అని కేటీఆర్ అన్నారు.

కార్యకర్తలకు న్యాయం చేస్తాం

'పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం తెలంగాణ అభివృద్ధిపై దృష్టి సారించడంతో పార్టీ కార్యకర్తలకు తగినంత న్యాయం చేయలేకపోయాం. పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను కాపాడుకుని వారికి అండగా నిలుస్తాం. పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించాలి.

కొందరు చెప్తున్నట్లు బీఆర్ఎస్ ఏ పార్టీలోనూ విలీనమయ్యేది లేదు. తెలంగాణ ఉన్నంత కాలం గులాబీ కండువా ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీలను మట్టి కరిపించి మళ్లీ కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకుందాం..'అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్వర్‌రెడ్డి, డాక్టర్ మెతుకు ఆనంద్, పట్నం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల బాధ్యత నేనే తీసుకుంటా, కానీ..: కిషన్‌రెడ్డి



ఈ కబురు, ఢిల్లీ: బీసీ రిజర్వేషన్లపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాట్ కామెంట్లు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు తీసేస్తే.. బీసీల రిజర్వేషన్ల బాధ్యత తానే తీసుకుంటానని అన్నారాయన. గురువారం ఉదయం ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ.. "రేవంత్ తన స్థాయికి మించి మాట్లాడుతున్నారు. ప్రధానమంత్రిని లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అంటారా? రేపు లంబాడాలను కన్వర్టెడ్ ఎస్టీ అంటారా?. అసలు ఆయనే కన్వర్టెడ్ కాంగ్రెస్. మజ్లిస్ కనుసన్నల్లో కాంగ్రెస్ పని చేస్తోంది. ఇదిలాగే కొనసాగితే ఒవైసీ కుటుంబానికే ముఖ్యమంత్రి పదవి ఇస్తారు. వచ్చేఎన్నికల్లో రేవంత్ ఓటమి ఖాయం.. .. గతంలోనే ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను తెలంగాణ హైకోర్ట్ కొట్టేసింది. మజ్లిస్ కనుసైగలతో కేసీఆర్ ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చారు. బీసీలకు 34 శాతం నుంచి 27 శాతం రిజర్వేషన్ తగ్గించారాయన. అలాంటప్పుడు ఇప్పుడెలా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తారు. మత రిజర్వేషన్లతో దేశంలో అల్లకల్లోలం జరుగుతుంది..

..అసలు ముస్లింలకు బీసీ రిజర్వేషన్లు ఎలా ఇస్తారు?. ముస్లింలకు పది శాతం రిజర్వేషన్లు తీసేస్తే.. బీసీల రిజర్వేషన్ బాధ్యత నేనే తీసుకుంటా. రాష్ట్రపతి, ప్రధానితో కూడా మాట్లాడతా అని కిషన్ రెడ్డి అన్నారు.

..బీసీలకు వెన్నుపోటు పొడవడంలో తెలంగాణ రోల్ మోడల్. బీసీలను మోసం చేయడంలో, అక్రమాలు చేయడంలో మేము నిరక్షరాస్యులం. కేసీఆర్ వల్ల జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీ సీట్లలో నాన్ బీసీలు మాత్రమే గెలిచారు. కాంగ్రెస్ తెచ్చిన బిల్లుతో బీసీలకు కేవలం 32 శాతం రిజర్వేషన్లు దక్కుతాయి. ఇది బీసీలను మోసం చేయడమే. రాజ్యాంగ సమస్యల వల్లే గవర్నర్ రాష్ట్రపతికి బీసీ బిల్లు పంపారు అని కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. "రాష్ట్రపతిపై తెలంగాణ మంత్రి వ్యాఖ్యలు సిగ్గు చేటు. దీనిపై సోనియాగాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలి" అని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారాయన.

# హ్యామ్ రోడ్లకు వచ్చే వారం టెండర్లు : మంత్రి కోమటిరెడ్డి



సమావేశంలో రాష్ట్ర స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, నీటిపారుదల, పంచాయతీ రాజ్, అటవీ శాఖ, మైనింగ్ శాఖల అధికారులు, ఎన్.హెచ్.ఏ.ఐ, ఎం.ఓ.ఆర్.టీ.హెచ్, రీజినల్ ఆఫీసర్స్, రైల్వే అధికారులు ఉన్నారు. అనంతరం చిట్ చాట్ లో మంత్రి మాట్లాడారు. మొదలు పెట్టిన అన్ని రోడ్ల నిర్మాణాలను వచ్చే మూడేళ్లలో పూర్తి చేయాలన్న లక్ష్యం పెట్టుకున్నట్లు వివరించారు. నాకు నా శాఖ తప్పా వేరే పనిలేదని, అందుకే వర్క లన్ని స్పీడ్ చేస్తున్నామని స్పష్టం చేశారు.

ఫస్ట్ ఫేజ్ లో రూ.6వేల కోట్లతో రోడ్ల నిర్మాణం పనులు మొదలు పెడుతున్నట్ల చెప్పారు. ట్రిబుల్ ఆర్ పై ఈ నెలాఖరు నాటి క్లారిటీ వస్తుందని చెప్పారు. 90 శాతం భూ సేకరణ పూర్తి అయిందన్నారు. ఈ నెల 12న హ్యామ్ రోడ్ పై కాంట్రాక్టర్లతో మీటింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. Slbc పనులు కూడా త్వరలో ప్రారంభం కాబోతున్నాయన్నారు. కేంద్ర మంత్రి గడ్కరీతో జరిగిన సమావేశంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారులకు, విజయవాడకు ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు చేసేందుకు అంగీకరించారని, ట్రిబుల్ ఆర్ నార్త్ పార్ట్ ఈ నెలలో కేంద్ర కేబినెట్ లో ఆమోదం తెలుపనున్నట్లు గడ్కరీ హామీ ఇచ్చారని అన్నారు. టాస్క్ ఫోర్స్ కమిటీ మీటింగ్ జరుగడం రాష్ట్రంలో ఇదే తొలిసారి అని చెప్పారు. అన్ని శాఖల అధికారులతో అభివృద్ధి పనులపై చర్చించామని పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలుపడుతుందని చెప్పుకొచ్చారు. సనత్ నగర్ టీమ్స్ అక్టోబర్ లో ఓపెన్ చేస్తామని, ప్రస్తుతం పనులన్ని చివరి దశ కు వచ్చాని చెప్పారు. మెడికల్ పరికరాలు వచ్చే నెలలో తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు.

ఢిల్లీ ధర్నా గ్రాండ్ సక్సెస్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును పాస్ చేయించేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు తలపెట్టిన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన ధర్నా గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు. రాహుల్ గాంధీ, ఖర్గే సడెన్ ప్రోగ్రామ్స్ వల్ల రాలేకపోయారు. శింబూ సోరెన్ మరణించడంతో రాహుల్ గాంధీ అక్కడికి వెళ్ళాల్సి వచ్చిందని, ఇండియా కూటమి ఎంపీలు ధర్నాకు వచ్చారని వివరించారు. కాంగ్రెస్ పార్టీలో ఫోన్ ట్యాపింగ్ సిస్టం లేదని స్పష్టం చేశారు. 10 ఏళ్ల అవినీతిపై కమిషన్ లతో విచారణ జరిపిస్తున్నామని అన్నారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో కేటీఆర్ తన డైరీలో పేర్లు రాసుకుంటున్నామని చెబుతున్నారు. గత పదేళ్ల BRS పాలనలో మా కార్యకర్తలులో ఎన్నో ఇబ్బందులు పడ్డారు. మేము రాయాలంటే ఎన్నో పేర్లు డైరీ లో రాసుకోవాలి, కాని ఏనాడు కూడా మేము అలా మాట్లాడలేదు, డైరీలో రాసుకోలేదని చెప్పారు. కలెక్టర్లను, ఎస్పీలను కూడా కేటీఆర్ తిడుతున్నారని మండిపడ్డారు. రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై విలేకర్లు అడిగిన పశ్నకు మంత్రి కోమటిరెడ్డి సైలెంట్ గా ఉన్నారు. జగదీష్‌రెడ్డిపై అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి నాది కాదని అన్నారు. ఉమ్మడి నల్గొండ అభివృద్ధి నా లక్ష్యం. నల్గొండ రింగ్ రోడ్ టెండర్స్ పిలిచామని చెప్పారు.

నేడు సినిమా కార్మికులతో సమావేశం

శుక్రవారం సినిమా కార్మికులతో సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో దిల్ రాజుతో పాటు పలువురు నిర్మాతలు భేటీకి వస్తారు. సినీ కార్మికులకు, నిర్మాతల మధ్య జరుగుతున్న వివాదాల నేపథ్యంలో సమ్మె సరుగుతుందని దానిని పరిష్కరించేందుకే సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశం అనంతరం ఇదో కొలిక్కి వస్తుందని అన్నారు.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షంతో

## చెరువులుగా మారిన రోడ్లు

**గురువారం రాత్రి కురిసిన వర్షా నికి హైదరాబాద్ ఎల్‌బీ నగర్‌లో జలమయమైన రహదారి**

**గంటన్నర వ్యవధిలో బీభత్సం సృష్టించిన వాన**

**లోతట్టు ప్రాంతాలు, కాలనీలన్నీ జలమయం.. నగరం మొత్తం ట్రాఫిక్ పద్మవ్యూహంలో..**

**కిలో మీటర్ల దూరం నిలిచిన వాహనాలు**

**గచ్చిబౌలిలో అత్యధికంగా 13.3 సెంటీమీటర్ల వర్షం**





ఈ కబురు, హైదరాబాద్/తిర్యాణి/కెరమెరి/కౌటాల: హైదరాబాద్ మహానగరంలో గురువారం రాత్రి కుండపోత వర్షం భీభత్సం సృష్టించింది. ప్రధాన రోడ్లన్నీ చెరువులను తలపించాయి. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడి జనజీవనం అతలాకుతలమైంది. లోతట్టు ప్రాంతాల్లోని బస్తీలు, కాలనీలు నీటమునిగి ఇళ్లలోకి భారీగా వరద నీరు చేరింది. ఓపెన్ నాలాలు, డ్రైనేజీల మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. చాలాచోట్ల పార్క్ చేసిన కార్లు నీట మునగగా, ద్విచక్ర వాహనాలు వరదలో కొట్టుకుపోయాయి. వాహనదారులతోపాటు పాదచారులు సైతం నరక యాతన పడ్డారు.సుమారు 43 ఫీడర్ల (11 కేవీ) పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంధకారం అలముకుంది. నగరం మొత్తం సుమారు గంటన్నర పాటు వర్షం దంచి కొట్టింది. గురువారం రాత్రి 11 గంటల వరకు అత్యధికంగా గచ్చిబౌలిలో 13.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సరూర్‌నగర్, శ్రీనగర్ కాలనీల్లో 12 సెంటీమీటర్ల వర్షం కురిసింది. గంట వ్యవధిలోనే 7 నుంచి 9 సెంటీమీటర్ల వర్షం పడింది. నగర శివారులోని పలు అపార్ట్‌మెంట్లలోకి భారీగా వరద నీరు చేరటంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేక ఇబ్బందులు పడ్డారు.

**నగరమంతా ట్రాఫిక్ చక్రబంధం..**

రోడ్లపై వరదనీరు భారీగా నిలిచిపోవటంతో హైదరాబాద్ నగరం మొత్తం గంటలపాటు ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుపోయింది. ఎల్‌బీనగర్ నుంచి చాదర్‌ఘాట్ వరకు, పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ మీదుగా గచ్చిబౌలి వరకు, ఖైరతాబాద్ నుంచి బేగంపేట వరకు, మెహిదీపట్నం నుంచి గచ్చిబౌలి వరకు, గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు, ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు, బషీర్‌బాగ్ నుంచి కోఠి మీదుగా మలక్‌పేట వరకు, ట్యాంక్‌బండ్ నుంచి ఎస్పీరోడ్, ఆర్పీరోడ్ వరకు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.కూకట్‌పల్లి, మియాపూర్, శేరిలింగంపల్లి, హైటెక్ సిటీ, మాదాపూర్, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మల్కాజిగిరి, ఖైరతాబాద్, హిమాయత్‌నగర్, సికింద్రాబాద్, నాంపల్లి, చార్మినార్, ఎల్‌బీనగర్, రాజేంద్రనగర్, ఐకియా, బయో డైవర్సిటీ, కొండాపూర్ జంక్షన్లలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఖైరతా బాద్ - రాజ్‌భవన్ రహదారి నీట మునిగింది.

**పలు జిల్లాల్లోనూ..**

పలు జిల్లాల్లోనూ గురువారం భారీ వర్షం కురిసింది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వరంగల్ జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షం పడింది. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని మూడు మండలాల్లో పిడుగుపాటుకు ఏడు పశువులు మృతిచెందాయి. చేలల్లో పని చేస్తున్న పలువురు గాయపడ్డారు.



# వందల కోట్లు పెరిగిన ఐశ్వర్యా రాయ్ సంపద

ఐశ్వర్యారాయ్ బచ్చన్.. సినిమాలు చూసే సామాన్యులకు కూడా ఈ పేరు తెలుసు. ఎంటర్‌టైన్మెంట్ ప్రపంచంలో మంచి పేరున్న తారల్లో ఒకరు. ఏ సినిమాలోనైనా ఆమె కొన్ని క్షణాలు కనిపించినా చాలు అని అభిమానులు ఆశిస్తారు. ఆకట్టుకునే అందం, అద్భుతమైన నటనతో విశేష కీర్తిని సంపాదించడమే కాదు.. చేతినిండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లతో బిజినెస్‌లోనూ రాణిస్తూ భారీ సంపదనూ నిర్మించుకున్నారు.

భారీ నెట్‌వర్త్

భారత సినీ ప్రపంచంలో టాప్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న ఐశ్వర్య రాయ్ బచ్చన్.. సంపదలోనూ అగ్ర స్థానంలో నిలిచారు. సియాసత్ నివేదిక ప్రకారం.. మే 2025 నాటికి ఐశ్వర్య రాయ్ బచ్చన్ రూ .900 కోట్ల నెట్‌వర్త్‌తో భారతదేశంలో రెండవ ధనవంతురాలైన నటి. మిస్ వరల్డ్ కిరీటాన్నిసాధించడమే కాకుండా పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో గుర్తింపు తెచ్చుకున్న ఆమె బాలీవుడ్‌లో అత్యధిక పారితోషికం తీసుకునే తారల్లో ఒకరు. న్యూస్ 18 ప్రకారం.. ఆమె ఒక్కో సినిమాకు దాదాపు రూ.10 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటుందని సమాచారం. నటనతో పాటు హైఎండ్ ఇండియన్, ఇంటర్నేషనల్ బ్రాండ్లను ప్రమోట్ చేయడం ద్వారా రూ.6-7 కోట్లు సంపాదిస్తోంది.

బిజినెస్ వెంచర్లు, విలాసవంతమైన ఆస్తులు

నటన, బ్రాండ్ ఎండార్స్ మెంట్స్ తో పాటు వ్యాపార ప్రపంచంలోకి కూడా ఐష్ అడుగు పెట్టింది. స్మార్ట్ పెట్టుబడుల కారణంగా ఆమెను బాలీవుడ్ అత్యంత విజయవంతమైన వ్యాపారవేత్తలలో ఒకరిగా పరిగణిస్తున్నారు. పాసిబుల్, యాంబీ వంటి స్టార్టప్‌లలో ఆమె పెట్టుబడులు పెట్టారు.

రియల్ ఎస్టేట్ విషయానికొస్తే ఆమెకు పలు విలాసవంతమైన ఆస్తులు ఉన్నాయి. ప్రస్తుతం ఆమె ముంబైలోని బాంద్రాలో రూ.50 కోట్లకు పైగా విలువ చేసే భారీ బంగ్లాలో నివసిస్తున్నారు. దుబాయ్ లోని జుమేరా గోల్ఫ్ ఎస్టేట్స్ లోని ఎత్తైన శాంక్చురీ ఫాల్స్ లో అద్భుతమైన విల్లా ఉంది.



# జాక్‌పాట్.. కుర్రాడు రూ.కోట్లు గెలిచాడు

అదృష్టం ఎప్పుడు ఎవరినీ ఎలా వరిస్తుందో చెప్పలేం. 30 ఏళ్లుగా తల్లిదండ్రులకు దక్కని అదృష్టం వారి కొడుక్కి దక్కింది. దుబాయ్ డ్యూటీ ఫ్రీ మిలీనియం మిలియనీర్ డ్రాలో 18 ఏళ్ల భారత సంతతి విద్యార్థి వేన్ నాష్ డిసౌజా 1 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.8.7 కోట్లు గెలుచుకున్నాడు.

ఇల్లినాయిస్ అర్బానాచాంపైన్ విశ్వవిద్యాలయం లో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విద్యను ప్రారంభించ డానికి యూఎస్ వెళ్తున్న వేన్.. వెళ్తూ వెళ్తూ జూలై 26న దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో లాటరీ టికెట్ కొన్నాడు. లక్కీ డ్రాలో ఆ టికెట్‌కే (సిరీస్ 510, నంబర్ 4463) జాక్‌పాట్ తగిలింది. వేన్ నాష్ డిసౌజా దుబాయ్‌లోనే పుట్టి పెరినప్పటికీ అతని తల్లిదండ్రులు ముంబైకి చెందినవారు. వేన్‌కు టీనేజర్ కావడంతో సొంతంగా అకౌంట్ లేదు. 18 ఏళ్లు నిండినా ఇప్పుడిప్పుడే కావడంతో అకౌంట్ సెట్ చేసుకోలేదు. దీంతో తన తండ్రి అకౌంట్‌ను ఉపయోగించి వేన్ డ్రాలోకి ప్రవేశించాడు. అతని కుటుంబం 30 సంవత్సరాలకు పైగా రాఫెల్ డ్రాలో పాల్గొంటోంది. అయినా వారికి దక్కని జాక్‌పాట్ వేన్‌కు దక్కింది.

వేన్ ఒక రోజు యూనివర్సల్ స్టూడియోలో నిద్రిస్తుండగా కాల్ వచ్చింది. తాను లాటరీ గెలిచినట్లు వారు తెలియజేశారు. దీంతో అతనికి ఇంక నిద్ర పట్టలేదు. ఈ విషయాన్ని వేన్ మొదట నమ్మలేదు. అంతా కల అనుకున్నాడు. ఈ ప్రైజ్ మనీని తన విద్యకు, తన సోదరి చదువుల కోసం, దుబాయ్ లో ప్రాపర్టీలో ఇన్వెస్ట్ చేయడానికి ఉపయోగించాలనుకుంటున్నట్లు వేన్ తెలిపాడు. 1999లో ఈ డ్రా ప్రారంభమైనప్పటి నుంచి 1 మిలియన్ డాలర్ల ప్రైజ్ అందుకున్న 255వ భారతీయుడిగా వేన్ నిలిచాడు.

# దేశంలో డేటా భద్రతకు అయ్యే సగటు ఖర్చు రూ. 22 కోట్లు

దేశంలో డేటా ఉల్లంఘనలకు సంబంధించి కంపెనీలు చేసే ఖర్చు గణనీయంగా పెరిగిందని ఓ నివేదిక వెల్లడించింది. 2025లో సగటున ఒక్కో సంస్థ చేసే ఖర్చు 13 శాతం పెరిగి రూ. 22 కోట్లకు చేరుకుందని, గతేడాది ఇదే సమయంలో ఈ వ్యయం రూ. 19.5 కోట్లుగా ఉందని గురువారం ప్రకటనలో టెక్ దిగ్గజం ఐబీఎం తెలిపింది. అయితే, ఉల్లంఘనలు జరగకుండా డేటా భద్రత కోసం అయ్యే ఖర్చులు పెరిగినప్పటికీ, కృత్రిమ మేధ(ఏఐ) భద్రత ఇప్పటికీ బలహీనంగానే ఉందని ఐబీఎం నివేదికలో పేర్కొంది. ఫిషింగ్, వ్యక్తిగత సమాచారాన్ని సేకరించేందుకు మోసపూరిత మెసేజ్ లేదా మెయిల్ వంటి ఘటనలే ఎక్కువగా జరుగుతున్నాయని, మొత్తం సైబర్ దాడుల్లో వీటి వాటాయే 18 శాతం ఉందని నివేదిక తెలిపింది. దీని తర్వాత థర్డ్ పార్టీ అమ్మకాలు, సరఫరా హామీ మోసాలు 17 శాతం, వ్యవస్థలపై దాడి 13 శాతంగా ఉన్నాయి. దేశంలో రీసెర్చ్ రంగాలు ఇలాంటి డేటా ఉల్లంఘనలను ఎదుర్కొనేందుకు ఎక్కువ ప్రభావితం అవుతున్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఈ రంగంలోని సంస్థలు దీనికోసం అత్యధికంగా రూ. 28.9 కోట్ల వరకు ఖర్చు చేస్తుండగా, రవాణా పరిశ్రమ రూ. 28.8 కోట్లు, పారిశ్రామ రంగం రూ. 26.4 కోట్లను ఖర్చు చేస్తున్నాయి.





మరోవైపు, ఏఐ విస్తృతంగా వాడుకలో ఉన్న నేపథ్యంలో, దాదాపు 60 శాతం సంస్థలు ఇంకా ఏఐ పాలసీని సిద్ధం చేసుకోలేదని, కొన్ని కంపెనీలు అటువంటి పాలసీని అభివృద్ధి చేస్తున్న దశలో ఉన్నాయని నివేదిక తెలిపింది. చాలా కంపెనీలు మళ్లీ అవకాశం ఉండదనే హడావుడిలో ఏఐని ఉపయోగించడంపై దృష్టి సారించాయి కానీ ఏఐ భద్రత, పాలసీని దాటవేస్తున్నాయని అభిప్రాయపడింది. వ్యాపార కార్యకలాపాల్లో ఏఐని విరివిగా వాడుతున్నప్పటికీ, భద్రత, పాలసీ విషయంలో కంపెనీలు వెనుకబడిపోతున్నాయని ఐబీఎం ఇండియా, దక్షిణాసియా టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథ్ రామస్వామి అన్నారు.



# పుంజుకున్న స్టాక్ మార్కెట్లు

ఐటీ, ఫార్మా స్టాక్స్ నేతృత్వంలో భారత్ బెంచ్‌మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ 50 భారీ రికవరీని సాధించాయి. సెన్సెక్స్ 811.97 పాయింట్లు పుంజుకుని రోజు కనిష్ట స్థాయి (79,811.29) నుంచి 80,623.26 వద్ద (0.10 శాతం లేదా 79.27 పాయింట్లు) ముగిసింది. నిఫ్టీ కూడా 252 పాయింట్లు పుంజుకుని 24,344.15 పాయింట్ల వద్ద (21.95 పాయింట్లు లేదా 0.09 శాతం) 24,596.15 వద్ద ముగిసింది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత వస్తువులపై అదనంగా 25 శాతం సుంకాన్ని ప్రకటించడంతో సెన్సెక్స్, నిఫ్టీలు పతనమయ్యాయి. గత వారం భారత దిగుమతులపై సంతకం చేసిన 25 శాతం సుంకాలు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. కొత్తగా ప్రకటించిన టారిఫ్‌లు 21 రోజుల నోటీసు పీరియడ్ తర్వాత ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి.

బీఎస్‌ఈలో టెక్ మహీంద్రా, ఎటర్నల్ (జొమాటో), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ టాప్ గెయినర్స్‌గా నిలవగా, అదానీ పోర్ట్స్, ట్రెంట్, హిందుస్థాన్ యూనిలీవర్ (హెచ్‌యూఎల్) నష్టపోయాయి. ఎన్ఎస్ఈలో హీరో మోటోకార్ప్, టెక్ మహీంద్రా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ టాప్ గెయినర్స్‌గా నిలవగా, అదానీ ఎంటర్ప్రైజెస్, అదానీ పోర్ట్స్, గ్రాసిమ్ టాప్ లూజర్స్‌గా నిలిచాయి.

విస్తృత సూచీలు కూడా కోలుకుని పాజిటివ్‌గా ముగిశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్ 0.33 శాతం లాభపడగా, స్మాల్ క్యాప్ 0.17 శాతం లాభపడింది. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ ఫార్మా 0.75 శాతం, ఐటీ 0.87 శాతం, మీడియా 0.99 శాతం, ఆటో 0.25 శాతం, పీఎస్ యూ బ్యాంక్ 0.29 శాతం, మెటల్ 0.13 శాతం లాభపడ్డాయి. నిఫ్టీ రియల్టీ 0.13 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 0.19 శాతం చొప్పున నష్టపోయాయి.



# ఎల్ఐసీ లాభం రూ.10,987 కోట్లు

**ముంబయి:** ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో స్టాండలోన్ ప్రాతిపదికన 5 శాతం వృద్ధితో రూ.10,987 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. సమీక్షా త్రైమాసికంలో నికర ప్రీమియంల ఆదాయం 5 శాతం వృద్ధితో రూ.1.19 లక్షల కోట్లుగా నమోదైంది. వ్యక్తిగత, బిజినెస్ ప్రీమియంల పెరుగుదల కారణంగా ప్రీమియం వసూళ్లు పెరిగాయి.

ఐఆర్‌డీఏఐ డేటా ప్రకారం.. తొలి ప్రీమియం వసూళ్లలో ఎల్ఐసీ 63.51 శాతం మార్కెట్ వాటాతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. సమీక్షా త్రైమాసికంలో వ్యక్తిగత ప్రీమియం ఆదాయం 6 శాతం వృద్ధితో రూ.71,474 కోట్లుగా నమోదైంది. గ్రూప్ ప్రీమియం ఆదాయం 2.46 శాతం పెరిగి రూ.47,726 కోట్లుగా నమోదైనట్లు ఎల్ఐసీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. క్యూ1లో కొత్త పాలసీల విక్రయాలు గతేడాదితో పోలిస్తే 14.75 శాతం క్షీణించాయి. ఈసారి 30.39 లక్షల పాలసీలను విక్రయించింది.

జూన్‌తో ముగిసిన త్రైమాసికం నాటికి ఎల్ఐసీ నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ మొత్తం 6 శాతం వృద్ధితో రూ.57.05 లక్షల కోట్లకు చేరింది. ఎల్ఐసీ తీసుకొచ్చిన బీమా సఖి యోజన కింద జూన్ 30 నాటికి 1.99 లక్షల మంది మహిళా ఏజెంట్లను నియమించినట్టు ఎల్ఐసీ ఎండీ, సీఈఓ దొరైస్వామి ఈ సందర్భంగా వెల్లడించారు. ఫలితాల నేపథ్యంలో ఎన్ఎస్ఈలో ఎల్ఐసీ షేరు విలువ స్వల్పంగా క్షీణించి రూ.886 వద్ద ముగిసింది.



# రాఘవ లారెన్స్ 'బుల్లెట్ బండి' టీజర్ విడుదల చేయబోతున్న అక్కినేని హీరో.. పోస్ట్ వైరల్

రాఘవ లారెన్స్ డ్యాన్స్ కొరియోగ్రాఫర్‌గా ఇండస్ట్రీకి పరిచయం అయి ఫుల్ పాపులారిటీ దక్కించుకున్నారు. ఆ తర్వాత దర్శకుడిగా మారి పలు చిత్రాలను సైతం తెరకెక్కించారు. నటుడిగానూ పలు మూవీస్ చేశారు. మల్టీ టాలెంట్స్‌తో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన రాఘవ లారెన్స్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీ అయిపోయారు. ఆయన హీరోగా నటిస్తున్న సినిమాల్లో 'బుల్లెట్ బండి' ఒకటి. ఈ చిత్రానికి ఇన్నసి పాండియన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ యాక్షన్ అడ్వెంచర్ మూవీని ఫైవ్ స్టార్ క్రియేషన్స్ బ్యానర్‌పై కతిరేసన్ నిర్మిస్తున్నారు.ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ప్రారంభం కాగా.. ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్ విడుదలై అందరిలో క్యూరియాసిటీని పెంచేశాయి. ఇందులోంచి ఇవి రెండు అప్డేట్స్ తప్ప మరేమి రాలేదు. దీంతో ప్రేక్షకులు నిరాశ చెందుతున్నారు. ఈనేపథ్యంలో.. తాజాగా, 'బుల్లెట్ బండి' రాబోతున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ఆగస్టు 8న వరలక్ష్మి వ్రతం సందర్భంగా తెలుగు టీజర్‌ను ఉదయం 10:10గంటలకు అక్కినేని నాగచైతన్య లాంచ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ మూవీ మేకర్స్ ట్విట్టర్‌లో ఓ పోస్ట్ షేర్ చేశారు.





# ఎవరు ఎలా అనుకున్నా నేను నేనే.. నేషనల్ క్రష్ సంచలన కామెంట్స్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస సినిమాలు ప్రకటిస్తూ ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతుంది. ఈ ఏడాది చావా, సికందర్, కుబేరా వంటి సినిమాలతో హిట్స్ తన ఖాతాలో వేసుకున్న ఈ హీరోయిన్.. త్వరలో గర్ల్‌ఫ్రెండ్ చిత్రంతో థియేటర్స్‌లో సందడి చేయబోతుంది. టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి హీరోగా నటిస్తున్న ఈ మూవీకి రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తుండగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ , మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మిస్తున్నారు. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో రాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

ఇదిలా ఉంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక ఫేక్ పీఆర్, సోషల్ మీడియా ట్రోలింగ్స్‌పై ఫైర్ అయ్యింది. 'మీరు ఎదుటి వారి పట్ల దయగా లేనప్పుడు.. కనీసం మౌనంగా ఉండండి.. ప్రజలను ఊపిరి పీల్చుకోనివ్వండి. ఇతరులు ఎదుగుతున్నప్పుడు ఎందుకు వారిని వెనక్కిలాగే ప్రయత్నం చేస్తారు. ఇక్కడ అందరికి ఎదిగే స్థలం ఉంది.. అలాగే కొందరు ఆమె కెమెరా కోసం చేస్తోంది.. ఫేక్ అంటూ ట్రోల్స్ చేస్తుంటారు. ఎవరు ఎలా అనుకున్నా నేను నేనే' అని తెలిపింది ఈ బ్యూటీ.



# ప్రధాని మోదీని కలిసిన కమల్‌హాసన్.. సోషల్ మీడియాలో పోస్టు

ప్రధాని నరేంద్ర మోదీ ని ప్రముఖ నటుడు, రాజ్యసభ ఎంపీ కమల్‌హాసన్ గురువారం కలిశారు. సంబంధిత ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. సమావేశంలోని ముఖ్యాంశాలు పంచుకున్నారు. "ప్రధాని నరేంద్ర మోదీని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తమిళనాడు ప్రజల ప్రతినిధిగా, కళాకారుడిగా ప్రధానికి కొన్ని అంశాలపై విజ్ఞప్తి చేశా. ప్రధానంగా.. కీళడి గురించి చర్చించా. తమిళ నాగరికత, తమిళ భాషను ప్రపంచవ్యాప్తం చేయడంలో ప్రధాని మద్దతు కోరా" అని తెలిపారు.

మక్కల్ నీది మయ్యం (ఎంఎన్‌ఎం) పార్టీ అధినేత కమల్.. రాజ్యసభ ఎంపీగా జులైలో ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. 'థగ్‌లైఫ్'తో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చారు. స్టంట్ మాస్టర్స్ అన్బు- అరివును దర్శకులుగా పరిచయం చేస్తూ.. కమల్ హీరోగా నటించనున్నారని కోలీవుడ్‌లో కొన్ని రోజుల క్రితం వార్తలొచ్చాయి. దీనిపై అధికారిక ప్రకటన లేదు.



# పీరియడ్ ఫొటోలు షేర్ చేసిన నిహారిక కొణిదెల..


బ్యూటిఫుల్ నిహారిక కొణిదెల.. ప్రస్తుతం కెరీర్‌పై గట్టిగా ఫోకస్ చేస్తుంది. నిర్మాతగా యూత్‌ను అట్రాక్ట్ చేసే సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. కొత్తగా యూట్యూబ్ ఛానల్ స్టార్ట్ చేసి.. సరికొత్త కంటెంట్ అందించేందుకు సిద్ధంగా ఉన్న మెగా డాటర్.. ఫిట్‌నెస్, హెల్త్ గురించి కూడా స్పెషల్ కాన్సంట్రేట్ చేస్తుంది. ఈ క్రమంలో జిమ్ టైమ్ ఫొటోస్ షేర్ చేసిన ఆమె.. నాలుగు రోజుల క్రితం పీరియడ్ టైంలో తన బాడీకి, ప్రజెంట్ ఉన్న బాడీకి మధ్య తేడా ఎలా ఉందో ఫొటోస్ పెట్టింది. ఉమెన్ బాడీ గురించి సెన్సేషనల్ కామెంట్స్ చేసింది.

'డియర్ లేడీస్.. స్త్రీ శరీరం చాలా అందమైనది. మన బాడీస్‌కు ఏం చేస్తున్నాయో తెలుసు. వాటి ఒకే ఒక్క జాబ్ ప్రొటెక్ట్ చేయడం, హీల్ చేయడం. మనం నెల మొత్తంలో ఒకేలా కనిపించలేం. హైయెస్ట్ హైస్, లోయెస్ట్ లోస్ ఫేస్ చేయడం సహజం. మీ బాడీ ఏం కోరుకుంటుందో ఇవ్వండి' అంటూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ పెట్టింది.

# అభిమానులకు సూపర్ గుడ్ న్యూస్.. స్టార్ కపుల్స్ కాంబోలో మరో భారీ బడ్జెట్ చిత్రం!


బాలవుడ్ క్యూట్ కపుల్స్‌లో రణబీర్ కపూర్, అలీయా భట్ ఒకరు. ఇక రియల్ లైఫ్ లోనే కాకుండా.. రీల్ లైఫ్‌లో కూడా జంటగా నటించి మేడ్ ఫర్ ఈచ్ అదర్ అనిపించుకున్నారు. ఈ క్యూట్ కపుల్స్ కాంబోలో వచ్చిన మూవీ 'బ్రహ్మాస్త్ర'. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ స్టూడియోస్, ధర్మ ప్రొడక్షన్స్, ప్రైమ్ ఫోకస్, స్టార్‌లైట్ పిక్చర్స్ బ్యానర్‌లపై కరణ్ జోహార్, రణబీర్ కపూర్, మారిజ్‌కే డిసౌజా, అయాన్ ముఖర్జీ, అపూర్వ మెహతా, నమిత్ మల్హోత్రా భారీ బడ్జెట్‌తో నిర్మించారు. 2022లో వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. దీంతో రణబీర్ కపూర్, అలీయా భట్ కాంబోకు ఫిదా అయిపోయారు ప్రేక్షకులు. ఈ క్రమంలోనే వీరిద్దరి కాంబోలో మరో మూవీ వస్తే బాగుండు అని అనుకోని వారు కూడా లేరు.

అలాగే బ్రహ్మాస్త్ర 2 కూడా వస్తున్నట్లు వార్తలు రాగా దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాలేదు. అయితే.. రణబీర్ కపూర్, అలీయా కాంబినేషన్‌లో ఓ మూవీ రాబోతున్నట్లు ఇటీవల వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై మరో ఇంట్రెస్టింగ్ బజ్ నెట్టింట ప్రత్యక్షమైంది. రణబీర్ కపూర్, అలీయా భట్ జంటగా నటిస్తుండగా.. సంజయ్ లీలా భన్సాలీ ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నట్లు తెలుస్తుంది. 'లవ్ అండ్ వార్' టైటిల్‌తో తెరకెక్కేందుకు సిద్ధం అవుతున్న ఈ సినిమా నుంచి లేటెస్ట్ బజ్ ఒకటి వచ్చింది. సెప్టెంబర్ 28న రణబీర్ కపూర్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ప్రత్యేక విందుగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నారట మేకర్స్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు వైరల్ అవుతుండగా.. ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# అభిమానులకు సూపర్ గుడ్ న్యూస్.. స్టార్ కపుల్స్ కాంబోలో మరో భారీ బడ్జెట్ చిత్రం!

ప్రభాస్ అభిమానులకు బంపర్ ఆఫర్ ఇచ్చిన 'స్పిరిట్' మూవీ టీమ్.. ఈ లక్కీ చాన్స్ కోసం ఏం చేయాలంటే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ 'స్పిరిట్'. ఇప్పటికూ అధికారిక ప్రకటన విడుదలై భారీ అంచనాలను పెంచేసింది. దీంతో ఈ మూవీ కోసం ఫ్యాన్స్‌తో పాటు సినీ సెలబ్రిటీలు సైతం ఎదురుచూస్తున్నారు. షూటింగ్ స్టార్ట్ కాకముందే మూవీ మేకర్స్ ప్రభాస్ అభిమానులకు బంపర్ ఆఫర్ ప్రకటించారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ప్రభాస్‌తో నటించే ఛాన్స్ సంపాదించుకోవచ్చని వెల్లడించారు. ఆడిషన్స్ నిర్వహించబోతున్న మూవీ టీమ్ 13 సంవత్సరాల నుండి 17 సంవత్సరాల వయసు కలిగిన అబ్బాయిలకు మాత్రమే అవకాశం ఉన్నట్లు ప్రకటించారు. ఇక ఇందులో పాల్గొనాలంటే spirit. bhadrakalipictures@gmai.comకి వివరాలు పంపించాలని తెలిపారు. పూర్తి పేరు, వయసు, ఎత్తు, ఫోన్ నెంబర్, లోకేషన్, ఫొటోతో పాటు 2 నిమిషాల వీడియో చేసి పంపించాలని తెలిపారు. అలాగే ఇందులోని రోల్ కోసం షార్ట్ హెయిర్ కట్ ఉండాలని కూడా ప్రకటనలోనే వెల్లడించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఈ లక్కీ చాన్స్‌ను కొట్టేసేందుకు పలువురు తమ వివరాలను పంపుతున్నారు. కాగా. 'స్పిరిట్' సినిమాతో డార్లింగ్ సరసన బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రంలో ప్రభాస్ మొదటి సారి పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నట్లు టాక్. ఇక ఈ భారీ బడ్జెట్ సినిమాను భద్రకాళి పిక్చర్స్, టి సిరీస్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుకుంటున్న 'స్పిరిట్' షూటింగ్ సెప్టెంబర్‌లో ప్రారంభించనున్నట్లు సమాచారం.



# భారత క్రికెట్ ఎవరి కోసం ఆగదు : గంగూలీ



రోహిత్, కోహ్లీ వంటి సీనియర్లు లేకుండానే శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని భారత యువ జట్టు ఇంగ్లాండ్ గడ్డపై సత్తాచాటడంపై భారత మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ స్పందించాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. భారత క్రికెట్ ఎవరి కోసం ఆగదన్నాడు. 'భారత క్రికెట్‌లో చాలా ప్రతిభ ఉంది. భారత క్రికెట్ ఎలా ఉందో ఒకసారి పరిశీలించండి. సునీల్ గవాస్కర్ వైదొలిగితే సచిన్ టెండూల్కర్ వచ్చాడు. ఆ తర్వాత రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్, వీవీఎస్ లక్ష్మణ్ ఉన్నారు. వారు వెళ్లిపోయిన తర్వాత కోహ్లీ వచ్చాడు. కోహ్లీ వెళ్లాక యశస్వి జైశ్వాల్, రిషబ్ పంత్, గిల్ వచ్చారు. భారత క్రికెట్‌లో చాలా ప్రతిభ ఉంది. అది పెరుగుతూనే ఉంది. మాకు అద్భుతమైన వ్యవస్థ ఉంది. దేశీయ క్రికెట్ చాలా బలంగా ఉంది. ఐపీఎల్ కూడా అలాంటి వేదికే.'అని గంగూలీ చెప్పుకొచ్చాడు. సిరీస్ గెలవకపోయినప్పటికీ టీమిండియా ప్రదర్శన పట్ల సంతోషం వ్యక్తం చేశాడు. నాలుగో టెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో 0/2 నుంచి డ్రా చేసుకోవడం, ఐదో టెస్టులో గెలిచి సిరీస్ సమయం చేయడం వరకు భారత్ అద్భుతమైన ప్రదర్శన చేసిందన్నాడు. రాహుల్,గిల్, జైశ్వాల్, పంత్, జడేజా, సుందర్ నిలకడగా రాణించారని ప్రశంసించాడు.



## ఐపీఎల్-2026పై ధోనీ కీలక వ్యాఖ్యలు..
# వచ్చే సీజన్ ఆడతాడా?లేదా?

ఆడినా ఆడకపోయినా తానెప్పుడు చెన్నయ్ సూపర్ కింగ్స్(సీఎస్కే) తోనే ఉంటానని ఆ జట్టు మాజీ కెప్టెన్ ఎం.ఎస్ ధోనీ తెలిపాడు. తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న ధోనీ.. వచ్చే సీజన్ ఆడటంపై సస్పెన్స్‌ను కొనసాగించాడు. వచ్చే సీజన్ ఆడటంపై నిర్ణయం తీసుకోవడం చాలా సమయం ఉందన్నాడు. అలాగే, సీఎస్కేతో అనుబంధం గురించి స్పందించాడు. 'మళ్లీ ఎల్లో జెర్సీతోనే వస్తారా? అని అడిగితే మాత్రం నేను ఎప్పుడూ సీఎస్కేతోనే ఉంటా. నేను ఆడతానా?లేదా? అనేది వేరే విషయం. నేను, సీఎస్కే కలిసే ఉంటా. అది వచ్చే 15 లేదా 20 ఏళ్లైనా సరే. సీఎస్కేతో నా అనుబంధం పెరుగుతూ వచ్చింది. అది ఒక వ్యక్తిగా, క్రికెటర్‌గా ఎదగడానికి ఉపయోగపడింది.'అని ధోనీ తెలిపాడు. అలాగే, గత రెండు సీజన్లలో సీఎస్కే వైఫల్యాన్ని ధోనీ అంగీకరించాడు. రెండేళ్లుగా తాము గొప్పగా ఆడలేదని, అత్యుత్తమ మార్క్‌ను అందుకోలేకపోయామన్నాడు. తాము ఎక్కడ తప్పు చేశామో అనే విషయాలను విశ్లేషించుకుంటున్నామని చెప్పాడు.

# నార్త్ జోన్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్.. వారికి కూడా జట్టులో స్థానం





భారత స్టార్ క్రికెటర్లు దేశవాళీ బాట పడుతున్నారు. ఈ నెలాఖరులో జరిగే దులీప్ ట్రోఫీ ఆడేందుకు సిద్ధమవుతున్నారు. టీమిండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా ఈ టోర్నీలో భాగంకానున్నాడు. కెప్టెన్ తొలి టెస్టు సిరీస్‌లోనే గిల్ ఇంగ్లాండ్ గడ్డపై ఆకట్టుకున్న విషయం తెలిసిందే. అతని నాయకత్వంలో భారత జట్టు ఐదో టెస్టుల సిరీస్‌ను 2-2తో డ్రాగా ముగించింది. ఇప్పుడు దులీప్ ట్రోఫీలో నార్త్ జోన్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించబోతున్నాడు. 2019-20లో దులీప్ ట్రోఫీలో భారత బ్లూ జట్టుకు గిల్ సారథిగా వ్యవహరించాడు. జట్టులో గిల్‌తోపాటు పలువురు అంతర్జాతీయ ప్లేయర్లు ఉన్నారు. అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, అన్షు ల్ కాంబోజ్‌లను నార్త్ జోన్ సెలెక్టర్లు జట్టులో చేర్చారు. హర్యానా బ్యాటర్ అంకిత్ కుమార్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. సెప్టెంబర్ 9 నుంచి జరిగే ఆసియా కప్‌కు గిల్, అర్ష్‌దీప్, హర్షిత్ రాణాలను ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే సెలెక్టర్లు వారికి రిప్లేస్‌మెంట్లను కూడా ప్రకటించారు. గిల్ స్థానంలో శుభమ్ రోహిల్లా, అర్ష్‌దీప్ స్థానంలో గుర్నూర్ బ్రార్, హర్షిత్ రాణా స్థానాలో అనుజ్ థక్రాల్ జట్టులోకి రానున్నారు. ఈ నెల 28 నుంచి క్వార్టర్ ఫైనల్స్‌తో దులీప్ ట్రోఫీ ప్రారంభంకానుంది. అదే రోజు ఈస్ట్ జోన్‌తో నార్త్ జోన్ ఎదురుపడనుంది.



# నన్ను జట్టు నుంచి రిలీజ్ చేయండి.. రాజస్థాన్ రాయల్స్‌కు సంజు శాంసన్ రిక్వెస్ట్

రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యంతో సంజు శాంసన్ కు పొసగట్లేదని కొంతకాలంగా వార్తలొస్తున్న సంగతి తెలిసిందే. సంజుని తీసుకోవడానికి చెన్నై సూపర్ కింగ్స్ ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే రాజస్థాన్ రాయల్స్ ముందు శాంసన్ రెండు ఆప్షన్లు పెట్టినట్లు సమాచారం. తనని ట్రేడ్ చేయాలని లేదా వేలంలో పాల్గొనేందుకు వీలుగా జట్టు నుంచి రిలీజ్ చేయాలని అధికారికంగా రిక్వెస్ట్ చేశాడట.

"సంజు శాంసన్, రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం మధ్య తీవ్రమైన విభేదాలు తలెత్తాయన్నది వాస్తవం. శాంసన్ తనను వేలంలోకి పంపాలని లేదా ట్రేడ్ చేయాలని అధికారికంగా అభ్యర్థించాడు. సంజు ఆర్ఆర్ ఫ్రాంఛైజీతో కొనసాగాలని కోరుకోవడం లేదని అతని కుటుంబ సభ్యులు బహిరంగంగా చెబుతున్నారు. అతనితో క్లోజ్‌గా ఉండే కొంతమంది క్రికెటర్లు కూడా ఫ్రాంఛైజీతో అతని సంబంధం గతంలో ఉన్నట్లుగా లేదని చెబుతున్నారు" అని జాతీయ మీడియాలో వార్తలొస్తున్నాయి. 2021 శాంసన్ రాజస్థాన్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. గతేడాది మెగా వేలానికి ముందు ఫ్రాంఛైజీ అతడిని రూ.18 కోట్లకు రిటైన్ చేసుకుంది.

# నేను సారీ చెప్పా.. మళ్లీ కలుద్దామంటూ పంత్ వాయిస్ నోట్ పంపాడు: క్రిస్ వోక్స్





ఇంగ్లాండ్ - భారత్ టెస్టు సిరీస్‌లో ఇద్దరు అందరి దృష్టిని ఆకర్షించారు. ఆ ఇద్దరూ గాయాలతోనే తమ జట్టు విజయం కోసం పోరాడారు. అందులో ఒకరు టీమ్‌ఇండియా ఆటగాడు రిషభ్ పంత్ కాగా.. మరొకరు ఇంగ్లాండ్ పేసర్ క్రిస్ వోక్స్. తీవ్రంగా గాయపడినా క్రీజ్‌లోకి వచ్చారు. పంత్‌కు పాదం గాయమైంది. క్రిస్‌వోక్స్ భుజం స్థానభ్రంశం కావడంతో ఒంటిచేత్తోనే బ్యాటింగ్ చేశాడు. ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమంగా నిలిచింది. చివరి మ్యాచ్ అనంతరం వోక్‌స్‌ను భారత క్రికెటర్లూ అభినందించారు. కెప్టెన్ గిల్, రిషభ్ పంత్ నుంచి తనకు సందేశాలు వచ్చాయని వోక్స్ వెల్లడించాడు.

"నొప్పితోనే బ్యాటింగ్‌కు రావడంపై శుభ్‌మన్ గిల్ నన్ను అభినందించాడు. సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నానని చెప్పాడు. ఐదో మ్యాచ్ ముగిసిన తర్వాత గిల్‌తో మాట్లాడా. నీకు ఇది గొప్ప సిరీస్‌గా నిలిచిపోతుందన్నా. బాగా ఆడావు. జట్టును ముందుండి నడిపించావని చెప్పా. బ్యాటింగ్‌లో రాణించి టీమ్‌కు మంచి సపోర్ట్ ఇచ్చావని అభినందించా. నేను బ్యాటింగ్‌కు రావాలనుకోవడం సరైందిగానే భావిస్తున్నా. ఇంకా 100 పరుగులు చేయాల్సిన తరుణంలో వెళ్లాల్సివచ్చినా బాధపడేవాడిని కాదు. కానీ, చివరికి మేం ఓడిపోవడం మాత్రం ఇప్పటికీ బాధిస్తుంది. నేనే కాదు ఇతర జట్ల ఆటగాళ్లూ ఇదే చేస్తారని అనుకుంటున్నా" అని వోక్స్ వెల్లడించాడు.

**ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టాడు..**

"నా ఫొటోకు రిషభ్‌పంత్ ఇన్‌స్టాగ్రామ్‌లో సెల్యూట్ ఎమోజీ పెట్టాడు. దానిని చూసి థాంక్యూ అని చెప్పా. మీ ప్రేమకు కృతజ్ఞుడిని. పాదం బాగానే ఉందని అనుకుంటున్నా అని రిప్లయ్ ఇచ్చా. దానికి పంత్ స్పందిస్తూ నాకు వాయిస్ మెసేజ్ పంపాడు. 'అంతా మంచే జరుగుతుందని ఆశిస్తున్నా. త్వరగా కోలుకోవాలి. తప్పకుండా మనం ఏదొక రోజు కలుద్దాం' అని పెట్టాడు. నేను కూడా పాదం అలా దెబ్బతిన్నందుకు సారీ చెప్పా" అని వోక్స్ తెలిపాడు. క్రిస్‌వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ షాట్ కొట్టేందుకు యత్నించి పంత్ గాయపడిన సంగతి తెలిసిందే.